ప్రతిఒక్కరి మనస్సులో మనసాక్షియొక్క పొర అలబడే విధానము?

మనమందరము ఒకరిలోఒకరము అన్నటుల కాలక్రమదారులలో జీవించడము, అలా జీవించుట యందు ఎవరికివారికిగా అనుభవము వెలుబడుటలో ఆ దారులే అనుభవమైన దారులుగ మారడము, ఆ తరువాత ఎవరి అనుభవపూర్వక దారులు వాళ్ళ మనస్సుదారులుగా అలబడటము, అలా ఎవరి మనస్సులోని దారులలో వారు జీవించబడుతు రావడము మొదలయ్యెను. కాబట్టి ఎవరి మనస్సులో వాళ్ళ అనుభవమైనదారులు వాళ్ళ అనుభవదారులలో వాళ్ళు జీవించబడుతు ఆ జీవితంలో సంతృప్తి చెందుతు, అసంతృప్తిని సవిచూచుటలో పూర్తిగా స్థిరపడుతురావలె. కాని ఆలోపే ఆ దారులను అటుఇటుగా మలుచుకొనుటకు వున్నది అని అనుటలోనే మనస్సు పుట్టుకకు కారణమైన ప్రాకృతికమండలము కాలగర్భంలోనే నిల్వరింపబడి అందునుంచియే ప్రకృతి యొక్క అణువును విడుదల చేయుటలో ఆ అణువుకే మనస్సు అను పేరు. అలా ఒక్కొక్కరికి ఒక అణువును విడుదల చేయుటలో ఒక్కొక్కరికి ఒక మనస్సు వున్నది అని తేలబడెను. కాబట్టి ఎవరి మనస్సులోనివి వాళ్ళ అనుభవమైన దారులు. కావున ఎవరి అనుభవపూర్వక దారులను వాళ్ళు తమ అనుభవములో ఏర్పడిన ఇష్టము అయిష్టత చేత అర్థం అయ్యి, అర్థంకాక సంతృప్తి అసంతృప్తిల నడుమున సరియైన దారులను అటుఇటుగా అనగా వంకరముగా మలుచుకొనెదురు. అలా మలుచుకొనుటకు తమ అనుభవ స్థితిగతులే కారణము అని వాళ్ళు ఎలా మల్చుకున్నారో అలా మలుచుకొనుటకు కారణములు ఏమిటో వాటిని అన్నింటి ఈ మనసాక్షియొక్క పొరలో నిల్వరింపబడిన అంతర్వాణి నింపుకొనును. కాబట్టి మనస్సు అనే పదనడకగా మారిన ప్రకృతియొక్క అణువులోనే అంతర్వాణి పుట్టుకకు కారణమైన ప్రాకృతికమండలము నుంచి అణువును వెలువరింపచేసి ఈ అణువును కూడ ఆ అణువులోనే నిల్వరింపచేయుటలో ఆ మనస్సు అనే పదనడకగా మారిన ప్రకృతియొక్క అణువు నుంచియే మనస్సుపొర విడుదల అగును. కావున ఆ పొరలోనే ఈ అంతర్వాణి అణువు నిల్వరింపబడుటలో అది మనసాక్షిగా మారును.